నటి వల్లే ఇన్‌స్టాగ్రామ్ డీయాక్టివేట్ చేసుకున్నారా తన మార్క్ ఆన్సర్ ఇచ్చిన విశ్వక్‌సేన్

హీరో విశ్వక్ సేన్ ఇన్?స్టాగ్రామ్ అకౌంట్ డీయాక్టివేట్ చేయడం ఇటీవల సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. దీనిపై రూమర్లు వచ్చాయి. మెకానిక్ రాకీ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్?లో ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు విశ్వక్. నటి వల్లే ఇన్?స్టాగ్రామ్ డియాక్టివేట్ చేసుకున్నారా? తన మార్క్ ఆన్సర్ ఇచ్చిన విశ్వక్?సేన్‌మాస్ కా దాస్, టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్?సేన్ ఈ ఏడాది గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాలతో డీసెంట్ హిట్స్ సాధించారు. మంచి జోష్?లో ఉన్నారు. విశ్వక్ ప్రస్తుతం మెకానిక్ రాకీ సినిమా చేస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ తేజ ముల్లపూడి. మెకానిక్ రాకీ సినిమా గ్లింప్స్ నేడు (జూలై 28) రిలీజ్ అయింది. ఈ గ్లింప్స్ కోసం లాంచ్ ఈవెంట్?ను మూవీ టీమ్ నిర్వహించింది.విశ్వక్?సేన్ కొన్ని వారాల క్రితం తన ఇన్?స్టాగ్రామ్ అకౌంట్ డీయాక్టివేట్ చేసుకున్నారు. అయితే, ఓ నటి వల్లే తాను ఇలా చేశారని రూమర్లు విపరీతంగా వచ్చాయి. మరిన్ని పుకార్లు కూడా చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై నేటి ఈవెంట్?లో విశ్వక్?సేన్?కు ప్రశ్న ఎదురైంది. దీనికి తన స్టైల్?లో ఆన్సర్ చెప్పాడు మాస్ దా దాస్.నేను వాళ్ల కోసం ఇన్?స్టాలో ఉంటాఏ నటి వల్ల ఇన్?స్టాగ్రామ్ అకౌంట్?ను డీయాక్టివేట్ చేశారని, సోషల్ మీడియాలో ఎందుకు యాక్టివ్?గా ఉండడం లేదని

విశ్వక్?సేన్?ను ఓ వ్యక్తి అడిగారు. దీంతో విశ్వక్ స్పందించారు. “నువ్వు అమ్మాయి కోసం ఇన్?స్టాగ్రామ్?లో ఉంటావు. నేను వాళ్ల (అభిమానుల) కోసం ఇన్?స్టాగ్రామ్?లో ఉంటా. కొందరు వేరే పనులు చేసేందుకు ఇన్?స్టాగ్రామ్?లో ఉంటారు. నేను ఫ్యాన్స్ కోసమే ఉంటా” అని విశ్వక్?సేన్ తెలిపారు.నటి వల్లే ఇన్?స్టాగ్రామ్ డీయాక్టివేట్ చేశానని ఎందుకు అనిపించిందని ఆ వ్యక్తిని విశ్వక్ ఎదురు ప్రశ్న వేశారు. గ్లామర్ హీరో కావడం వల్ల ఒత్తిడి వస్తుందేమోనని అనుకున్నానని ఆ వ్యక్తి.. అంటే ఆ ప్రెజర్ ఎవడైనా వద్దనుకుంటాడా అని విశ్వక్ పంచ్ వేశారు. హీరోయిన్ వల్లనో, ఒత్తిడి వల్లనో తాను ఇన్?స్టా డీయాక్టివేట్ చేయలేదని స్పష్టంగా చెప్పేశారు.కారణమిదే.. మళ్లీ వస్తాతనకు 30 సంవత్సరాల వయస్సు వచ్చిందని తనకు అర్థమైందని, ఫోన్ పక్కన పెట్టి పని ఎక్కువ సేపు చేయాలనే ఉద్దేశంతోనే తాను ఇన్?స్టాగ్రామ్ డీయాక్టివేట్ చేశానని విశ్వక్?సేన్ చెప్పారు. సినిమా రిలీజ్ అయ్యే వారం ముందు మళ్లీ ఇన్?స్టాగ్రామ్?లోకి వస్తానని.. రిలీజ్ అయిన వారం తర్వాత మళ్లీ డీయాక్టివేట్ చేస్తానని విశ్వక్ అన్నారు.
మెకానిక్ రాకీ గురించి..మెకానిక్ రాకీ సినిమా అక్టోబర్ 31వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ మూవీలో విశ్వక్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్?గా నటిస్తున్నారు. శ్రద్ధ శ్రీనాథ్, సునీల్, నరేశ్, హైపర్ ఆది, హర్షవర్ధన్, వైవా హర్ష కీలకపాత్రలు పోషిస్తున్నారు. జేక్స్ బెజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఎస్ఆర్‌టీ ఎంటర్‌టై?న్?మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
విశ్వక్?సేన్.. ‘లైలా’ అనే సినిమా కూడా ఓకే చెప్పారు. ఈ మూవీలో లేడీ గెటప్?లో కనిపించనున్నారు. ఈ చిత్రం నుంచి ఓ ప్రీ-లుక్ కూడా రివీల్ అయింది. లేడీ గెటప్?లో విశ్వక్? ముఖాన్ని కాస్త చూపించారు మేకర్స్. జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్ కేవీతోనూ ఓ మూవీకి విశ్వక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. స్క్రిప్ట్ విన్న విశ్వక్ ఓకే చేశారని సమాచారం బయటికి వచ్చింది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ గురించి అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది.

ఆ దర్శకుడితో పవన్ కల్యాణ్ సినిమా ఉంటుందా నిర్మాత చెప్పిన అప్‌డేట్ ఇదే

దర్శకుడు సురేందర్ రెడ్డితో పవన్ కల్యాణ్ మూవీపై నాలుగేళ్ల క్రితమే ప్రకటన వచ్చినా ఇప్పటి వరకు ముందడుగు పడలేదు. దీంతో ఈ ప్రాజెక్ట్ లేకనట్టేదనే భావన కలిగింది. అయితే, తాజాగా ఈ ప్రాజెక్టుపై రామ్ తాళ్లూరి అప్?డేట్ చెప్పారు.
ఆ దర్శకుడితో పవన్ కల్యాణ్ సినిమా ఉంటుందా? నిర్మాత చెప్పిన అప్?డేట్ ఇదేపవర్ స్టార్ పవన్ కల్యాణ్ లైనప్?లో ప్రస్తుతం మూడు సినిమాలు ఉన్నాయి. ఓజీ, హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాలు షూటింగ్ పెండింగ్?లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ బాధ్యతలు తీసుకోవడంతో మళ్లీ ఆయన షూటింగ్?లకు ఎప్పుడొస్తారో అనేది సందిగ్ధంగా ఉంది. కాగా, నాలుగేళ్ల కిందట 2020లో డైరెక్టర్ సురేందర్ రెడ్డితో పవన్ మూవీపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. అయితే, ఈ ప్రాజెక్టు పట్టాలు ఎక్కలేదు. అయితే, తాజాగా నేడు (జూలై 28) ఈ సినిమాపై నిర్మాత రామ్ తళ్లూరి స్పందించారు.మా సైడ్ అంతా అయిపోయిందివిశ్వక్?సేన్ హీరోగా నటిస్తున్న మెకానిక్ రాకీ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ నేడు (జూలై 28) జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో మూవీ టీమ్ సభ్యులు మాట్లాడారు. ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్?తో సురేందర్ రెడ్డి చిత్రం గురించి నిర్మాత రామ్ తళ్లూరి ఈ ప్రెస్?మీట్?లో క్వశ్చన్ ఎదురైంది. దీంతో ఆయన స్పందించారు. తమ సైడ్ పనులన్నీ అయిపోయాయని చెప్పారు.ఈ సినిమా అంతా పవన్ కల్యాణ్ చేతుల్లోనే ఉందని, తమ సైడ్ పనులన్నీ అయిపోయాయని రామ్ తాళ్లూరి తెలిపారు. “మన చేతుల్లో ఏం లేదు. ఏం జరుగుతుందో మీకు తెలుసు కదా. మా సైడ్ వర్క్ అయిపోయింది. స్క్రిప్ట్ లాకింగ్ అయిపోయింది. పూజ అయిపోయింది. అన్నీ అయిపోయాయి. నెక్స్ట్ అంతా ఆయన చేతుల్లో ఉంది. ఒక వారం ముందే ఆయనను కలిశా” అని రామ్ తాళ్లూరి తెలిపారు. వీలు చూసుకొని పెండింగ్ సినిమాలను పవన్ కల్యాణ్ చేయొచ్చని ఆయన అన్నారు.2020లో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సురేందర్ రెడ్డితో సినిమాపై అధికారిక ప్రకటన వచ్చింది. “యథా కాలమ్.. తథా వ్యవహారమ్” అంటూ ఓ పోస్టర్ వచ్చింది. ఏజెంట్ పూర్తయ్యాక పవన్?తో సురేందర్ రెడ్డి ఈ మూవీ చేస్తారని భావించినా.. అలా జరగలేదు. దీంతో ఈ చిత్రం ఇక లేదేమోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.పవన్ ఇటీవల ఏమన్నారంటే..
తన పెండింగ్ సినిమాల గురించి పవన్ కల్యాణ్ ఇటీవల ఓ సభలో స్పందించారు. తాను ప్రస్తుతం తన మంత్రిత్వ శాఖలపై దృష్టి పెట్టానని అన్నారు. కనీసం మూడు నెలలు పూర్తిగా ఈ పనులపైనే ఉంటాననేలా చెప్పారు. ఇప్పటికీ అంగీకరించిన సినిమాలు ఆ తర్వాత వీలుచిక్కినప్పుడు షూటింగ్?లు చేస్తూ పూర్తి చేస్తానని అన్నారు. అయితే, ఇప్పటి నుంచి తన అధిక ప్రాధాన్యత ప్రజాసేవకే అని పవన్ స్పష్టం చేశారు.ముందుగా ఏదో..!ఓజీ, హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలను పవన్ పూర్తి చేయాల్సి ఉంది. అయితే, ఆయన ముందుగా ఏ చిత్రానికి ప్రాధాన్యత ఇస్తారో అనేది ఉత్కంఠగా ఉంది. వీటిలో సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఓజీ ఎక్కువ శాతం షూటింగ్ పూర్తయిందని తెలుస్తోంది. దీంతో ఈ గ్యాంగ్?స్టర్ యాక్షన్ మూవీనే ముందుగా వస్తుందనే అంచనాలు ఉన్నాయి.హరిహర వీరమల్లు సినిమాను కూడా నిర్మాతలు ట్రాక్?పై తెచ్చారు. ఈ మూవీ నుంచి డైరెక్టర్ క్రిష్ వైదొలిగారు. ఇప్పుడు డైరెక్టర్ జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకున్నారు. ఈ చిత్రం రెండు భాగాల్లో ఉండనున్నట్టు తెలుస్తోంది. ఫస్ట్ పార్ట్ టీజర్‌నే మేకర్స్ ఇటీవలే రిలీజ్ చేశారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఓజీ, హరిహర వీరమల్లు తర్వాతే వచ్చే అవకాశాలు ఉన్నాయి. సురేందర్ రెడ్డితో పవన్ సినిమా చేస్తారా లేదా అనే విషయం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

క్రేజీ న్యూస్.. రామ్, మహేశ్ బాబు మూవీ సెట్స్‌పైకి వెళ్లే టైం ఫిక్స్



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రస్తుతం డబుల్‌ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరీ జగన్నాద్ దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా విడుదల కాకముందే రామ్ కొత్త సినిమా న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో ఓ సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడని ఇప్పటికే నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఈ క్రేజీ సినిమాపై ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. సెప్టెంబర్‌లో ఈ మూవీ షూటింగ్ మొదలు కానుండగా%౦% వచ్చే నెలలో దీని కోసం సెట్‌ను కూడా నిర్మించనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు డైరెక్టర్ అండ్ టీం ప్రస్తుతం నటీనటుల ఎంపికపై ఫోకస్ పెట్టగా.. ఆగస్టు చివరి కల్లా ఈ ప్రక్రియ పూర్తి కానుందని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ అప్‌డేట్ రౌండప్ చేస్తోంది.టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా.. త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలుస్తోంది. మరి మహేశ్ బాబు ఎనర్జిటిక్ యాక్టర్ రామ్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

కెప్టెన్ మిల్లర్ వర్సెస్ రాయన్.. ధనుష్‌కు పర్‌ఫెక్ట్ బర్త్ డే గిఫ్ట్ ఇదే

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ టైటిల్ రోల్ పోషించిన కెప్టెన్ మిల్లర్ ఈ ఏడాది జనవరి 12న గ్రాండ్‌గా విడుదలైన విషయం తెలిసిందే. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన కెప్టెన్ మిల్లర్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ధనుష్ తాజాగా రాయన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు.స్వీయ దర్శకత్వంలో టైటిల్ రోల్ పోషించగా.. సూపర్ హిట్ టాక్‌తో స్ట్రీనింగ్ అవుతూ మాస్ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతోంది. తాజాగా రాయన్ అరుదైన ఫీట్ నమోదు

చేసింది. రాయన్ మూడు రోజుల గ్లోబల్ గ్రాస్ కెప్టెన్ మిల్లర్‌ను అధిగమించనుంది. తాజా అప్‌డేట్ ప్రకారం రాయన్ రెండు రోజుల గ్లోబల్ వసూళ్లు రూ.50 కోట్లకుపైగా నమోదయ్యాయి. ధనుష్‌కు ఇదే సరైన బర్త్ డే గిఫ్ట్ అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.
డీ50వ తెరకెక్కిన రాయన్ చిత్రంలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, ఎస్‌జే సూర్య , కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

రాజాసాబ్ వచ్చేస్తోన్నాడు - ఇంకా షేకే - ప్రభాస్ మూవీ గ్లింప్స్ రిలీజ్ డేట్ అండ్ టైమ్ ఇదే

ప్రభాస్ రాజాసాబ్ నుంచి కొత్త అప్‌డేట్ రాబోతోంది. ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ డేట్‌తో పాటు టైమ్‌ను నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రివీల్ చేసింది. ప్రభాస్ కొత్త పోస్టర్‌ను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నది.
ప్రభాస్ రాజాసాబ్ ప్రభాస్ ఫ్యాన్స్‌కు రాజాసాబ్ మేకర్స్ గూడ్‌న్యూస్ వినిపించారు. ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ డేట్, టైమ్ చెప్పేశారు. రాజా సాబ్ మూవీ గ్లింప్స్ సోమవారం సాయంత్రం ఐదు గంటల మూడు నిమిషాలకు రిలీజ్ కాబోతున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. వరే వరే వరే వచ్చేశాడు రాజాసాబ్.డార్లింగ్ కమ్‌బ్యాక్‌తో ఇంకా షేకే అంటూ ట్వీట్ చేసింది. పాన్ ఇండియా అని కాకుండా ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ అంటూ ఈ ట్వీట్‌లో పేర్కొనడం ఆసక్తిని పంచుతోంది. ట్వీట్‌తో పాటు ఓ పోస్టర్‌ను నిర్మాణ సంస్థ అభిమానులతో పంచుకున్నది. ఈ పోస్టర్‌లో ప్రభాస్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తోన్నాడు. గడ్డం తో బ్లేజర్ ధరించి కొత్తగా అతడి లుక్ ఉంది. అయితే ఈ పోస్టర్‌లో ప్రభాస్ ముఖాన్ని మాత్రం చూపించలేదు. ఈ పోస్టర్‌లో ప్రభాస్‌తో పాటు ఓ వింటేజ్ కారు కనిపిస్తోంది. కారుకు ఉన్న సైడ్ మిర్రర్‌కు ఫ్లవర్ బొకే, బ్యాగ్ వేలాడుతోన్నాయి.గ్లింప్స్‌తోనే క్లారిటీ...ఈ ఫ్యాన్ ఇండియా గ్లింప్స్‌తోనే రాజాసాబ్ ప్రమోషన్స్ మొదలుపెట్టబోతున్నట్లు సమాచారం. ఈ గ్లింప్స్‌తోనే రాజాసాబ్‌లోని హీరోయిన్లు ఎవరు? రిలీజ్ ఎప్పుడనే ప్రశ్నలకు మేకర్స్ సమాధానం ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. రాజాసాబ్ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తోన్నాడు. సూపర్ నాచురల్ కామెడీ హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ మూవీ రూపొందుతోన్నట్లు వార్తలు వినిపిస్తోన్నాయి.ఇద్దరు హీరోయిన్లు...ఇందులో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటించనున్నట్లు సమాచారం. రిద్ధి కుమార్ ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు చెబుతోన్నారు. ఈ మూవీతో కోలీవుడ్ కమెడియన్ యోగిబాబు టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోన్నట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు చెబుతోన్నారు.200 కోట్ల బడ్జెట్...రాజా సాబ్ మూవీని దాదాపు 200 కోట్ల బడ్జెట్‌తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ ప్రొడ్యూస్ చేస్తోంది. తమన్ మ్యూజిక్ అందిస్తోన్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ మూవీ రిలీజ్ కానున్నట్లు సమాచారం. తెలుగు, హిందీతో పాటు మిగిలిన దక్షిణాది భాషల్లో ఈ మూవీని రిలీజ్ చేస్తోన్నారు.కల్కి ...1100 కోట్ల కలెక్షన్స్...కాగా ఇటీవల రిలీజైన కల్కి 2898 ఏడీ మూవీతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్నాడు ప్రభాస్. జూన్ 27న ప్రేక్షకులు ముందుకొచ్చిన ఈ మూవీ రాబట్టింది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com